(11)

# సుడిగాలిలోని దీపం

రచన :
శ్రీమతి ఆర్. వసంత

(గతసంచిక తరువాయి)

ఆ రోజు సోమవారము. సూర్యుడు ప్రచండజ్వాలలను విరజిమ్ముతూ ఆకాశంలోనికి రాసాగాడు. వేసవికాలము కావున విశాఖపట్నమున 10 గంటలకే ఎండలు తీక్షణంగా వుండసాగింది. సముద్రపు ఒడ్డునమాత్రం కొంత ఎండలు తక్కువగా వుండసాగింది.

ఆరోజున ఆఫీసులో అందరు వచ్చి వివరిపనులు వారు స్కూలుపిల్లలులాగ వంచినతలలను ఎత్తకుండా, చేసుకొంటూ రాసాగారు. ఉదయము 10-45 అయిననూ మేనేజరుసీటు కాళీగా ఉండసాగింది. రాధాదేవి అందరికంటే ముందుగావచ్చి సీటులో కూర్చొనేది. కాని ఆరోజుమాత్రం ఎందుకో యింకా రాలేదు.

గోపి తనపనులు చూచుకొంటూ ప్యూనును 'అమ్మగారు వచ్చారా ?' అని అడగసాగాడు. కాని ప్యూను యింకా రాలేదని బదులు చెప్పసాగాడు.

అసిస్టెంటు మనేజరు పరమశివం తనసీటులో కూర్చొని తనపనులు చూసుకొంటూ, మరికొందరు క్లర్కులకు ఎలాగ పనులు చేయాలో పురమాయిస్తూ వుండసాగాడు.

గోపికి 'అమ్మగారు రాలేదా?' అని ప్యూన్ని పదేపదే అడగడం ఎందుకో కష్టంగా అగుపించింది. గంట 11-30 గంటలు కావస్తుంది, తనవాచిని ఒకసారి చూచుకొని, ఎందుకింతకష్టం. 'అసిస్టెంటు మేనేజరు పరమశివంగారిని అడిగి తెలుసుకుందామని క్రిందటిరోజు తాను చేసిన స్టేట్మెంటు ఫైలు తీసుకొని దగ్గరకువెళ్లి 'నమస్కారం సార్' అన్నాడు.

పరమశివం తలఎత్తి చూశాడు.

'సార్, అమ్మగారు శుక్రవారం మెటీరియల్స్ స్టేట్మెంటు వేయమన్నారు. వాటిని వేశాను. గోడౌనుకువెళ్లి చెక్ చేశాను. అన్ని కరుక్టుగావుంది. మీరు సంతకం పెట్టారంటే డిస్పాచ్ చేయబడుతుంది, అని సందేహంతో చెప్పసాగాడు.

పరమశివం ఫైలులోని ప్రతికాగితం జాగ్రత్తగా పది నిమిషాలుదాకాచూచి, చివరన తాను సంతకంచేసి గోపికి ఫైలు యిస్తూ—

'మన ఏజంట్లకు ఎంత ఎంత మెటీరియల్సు పంపాలో రాధాదేవిగారు, డిస్పాచ్క్లర్కుకు తెలిపారు, కావున యీరోజే గూడ్సు పంపమని చెప్పింది అన్నాడు.

'అలాగేనండి' అని ఫైలుతీసుకొని సందేహిస్తూ అక్కడనే నిలబడసాగాడు.

అసిస్టెంటు మేనేజరు తలఎత్తిచూచి. 'ఏమిటి యింకా ఏదైనా మాట్లాడాలా' అన్నారు.

గోపి సందేహంతో 'మరేం లేదండి. అమ్మగారి సీటు కాళీగావుంది. ప్రతిరోజు ఆఫీసుగదిలో కూర్చొని మనకు సలహాలుయిస్తూ, మన మంచినే కోరే ఆ కరుణామూర్తి రాలేదంటే, ఎందుకో బాధగా వుందండి. సెలవుపెట్టి ఏవూరైనా వెళ్ళారా' అని బాధగా అడిగాడు.

పరమశివం తన కంటిఅద్దాలు తీసి టేబిలుమీదవుంచుతూ 'నీవు చెప్పేది నిజమే గోపి. దీపం వెలుగును విరజిమ్ముతూ తాను మసియైపోతూ వుంటుంది. అలాగే అమ్మగారి జీవితం ఇతరులకోసం తన జీవితాన్ని అంకితంచేసి, తను ఏమీ వుంచుకోకుండావుండే ఆ మృతమూర్తి.

---

విద్యార్థులు సంతరించుకునే అవకాశం పోయింది. దేశంలో విద్యావ్యాప్తిని ఈ కరస్పాండెంస్ కోర్సులు దోహదం చేసినా రూపాయి విలువ పడిపోయినట్లు దేశంలో విద్యాప్రమాణాలు బాగా పడిపోయాయి. క్రమ పద్ధతిలో విద్యార్జనవల్ల రెండు ప్రయోజనా లున్నాయి. మొదటిది చిత్తశుద్ధి క్రమశిక్షణ, రెండవది పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుని జీవికను సాగించే దానికి అవసరమైన తెలివితేటల్నూ సామర్థ్యమూ. నేటి విద్యావిధానం వల్ల విద్యార్థుల మానసిక శారీరక స్థాయి ఎంతగా దిగజారిపోతుందో ఇటు ప్రభుత్వం గాని అటు తల్లిదండ్రులు గాని ఆలోచించడం లేదు.

—భాస్కరరాజు నాగేశ్వరరావు.

అలాంటి కరుణామూర్తి రాలేదంటే, నీకేకాదు, యీ ఆఫీసులో అందరికి బాధగా, విచారంగా వుంది.

అని రెండుసెకండ్లు కండ్లుమూసుకొని బాధగా శ్వాసం పీలుస్తూ 'రాధాదేవిగారికి రాత్రినుండి జ్వరంగా వుందని, ఒకరోజు సెలవువ్రాసి పంపించారు. భగవంతుడు ఆమెకు నిండుఆరోగ్యం ప్రసాదించాలి' అని పూర్తిచేశాడు.

ఆమాటలు వినడంతో మనసు ఎక్కడనో ఎగిరిపోయి నట్లు నిశ్చేష్టుడయి అలాగే నిలబడిపోయాడు పరమశివం, గోపి చెయ్యిపట్టుకొని 'గోపి! గోపి!' అని వూపడంతో యీలోకానికి వచ్చాడు.

'ఏమైనది గోపి' అని ఆశ్చర్యంగా అడిగాడు.

'అబ్బే, ఏమీలేదండి' అని బాధతో ఆ స్టేట్‌మెంటు గోడౌన్‌క్లర్కుకు యిచ్చిపంపించి తన సీటులోని కుర్చీలో కుప్పలాగా కూలిపోయాడు.

గోపికంటికి రాధాదేవి తల్లిలాగ, సోదరిలాగా, అన్నిటి కన్న అమృతమును పంచియిచ్చే దేవతలాగ కనిపించ సాగింది. అలాంటిదేవతకు ఆరోగ్యం బాగుగాలేదంటే తనకే జ్వరం వచ్చినట్లు బాధపడసాగాడు.

మనసులోనే 'భగవంతుడా! పదిమందికి మంచిని పంచియిచ్చే ఆ స్త్రీమూర్తికి ఎటువంటికష్టాలు రానివ్వకు. ఆమెకు నిండుఆరోగ్యము ప్రసాదించు' అని మనసులోనే ప్రార్థించసాగాడు.

రాఘవయ్య, 'గోపి! గోపి!' అని పిలుస్తూ తన్ను భుజంపట్టి కదలిస్తూవుంటే, యీలోకానికివచ్చి కన్నీళ్ళు తుడుచుకొంటూ 'హూ' అని చూడసాగాడు.

'ఏమిటి గోపి! నీకు ఆరోగ్యం బాగులేదా! ఎందుకు కంట తడిపెడతావు' అన్నాడు.

గోపి. 'అవునండి బాగులేదు' అని ముక్తసరిగా జవాబిచ్చాడు.

'రా గోపి, 1 గంట అవుతుంది. లంచ్‌కి రావా?' అన్నాడు.

'సారీ మీరు వెళ్ళండి, నాకు బాగులేదు' అన్నాడు.

'అలాగే' అని రాఘవయ్య వెళ్ళిపోయాడు.

'అవును, నాప్రాణం అమ్మగారితోనే వెళ్ళిపోయింది. వారికి ఆరోగ్యం బాగుగాలేదంటే నాకు బాగుగాలేదు' అని ఒక అర్థకాగితంతీసుకొని గపగబా, అర్ధరోజు సెలవువ్రాసి, మేనేజరు టేబుల్‌మీదవుంచి ఆఫీసుబయటకు వచ్చాడు.

తాను ఎటు వెళ్తూవున్నది తనకే తెలియలేదు. కాళ్ళు నేరుకా బస్‌స్టాప్‌కు వెళ్ళింది. నిముషము ఒక యుగంలాగ కనుబడసాగింది గోపికి. తన వాచ్‌చూచుకొని, వీధివైపు చూడసాగాడు. కాని బస్సు యింకారాలేదు. 15 నిముసాలు తర్వాత బస్సు రాక్షసునిలాగా, నడవలేకనడవలేక మెల్లగా రాసాగింది.

సినిమాలకు వెళ్ళే టైం కాబట్టి మనుష్యులను నింపుకొని రాసాగింది. వెంటనే బలమంతా చూపించి లోనికి వెళ్ళాడు. కాని అంతమంది నిలబడివుండడంవలన, తాను కూడా నిలుచున్నాడు.

మరో 5 నిముషాలకు అలంకార్ థియేటరు రావడం వలన, బస్సంతా కాళీ అయింది. 'బ్రతికించావు భగవంతుడా!' అని సీటులో గోపి కూర్చొన్నాడు. అలాగ కూర్చొన్నాడేకాని, మనసు పరిపరివిధాలుగా బాధపడుతూ, కీడునే శంకించసాగింది. తనకు తెలియకుండా కంట్లోనుండి నీళ్ళు తిరగడం ప్రారంభించసాగింది.

గోపి చేబులోనుండి చేతిరుమాలు తీసుకొని కన్నీళ్ళు తుడుచుకొంటూ 'భగవంతుడా! అమ్మగారికి ఏకష్టం లేకుండా సంతోషంగావుండేవిధంగా అనుగ్రహించు, నీకు కావాలంటే నాకు జ్వరం యివ్వు' అని మనసులో పిచ్చిపిచ్చిగా ప్రార్థించసాగాడు.



కండక్టరు గాంధీనగర్ వచ్చింది, దిగండి అని అరవడంతో ఆత్రంతో దిగసాగాడు గోపి.

తనవాచిలో రెండుగంటలు అయిందని చూపించసాగింది. ప్రక్కన్నే రాధాదేవి యిల్లు వుండడంవలన కాపౌండుగేటు తెరచుకొని యింటిలోనికి వెళ్ళాడు.

గోపి సంకోచిస్తూ 'అమ్మగారు! అమ్మగారు! అని మెల్లగా పిలిచాడు.

పిలుపువిని ప్రక్కగదిలోనుండి సీతాలు వచ్చింది,

గోపి 'సీతాలు! అమ్మగారికి ఆరోగ్యం బాగుగా లేదని సెలవుపెట్టాను. యిప్పుడు ఎలాగ వున్నారు, అని బాధతో అడిగారు.

సీతాలు 'ఏం చెప్పమంటారు బాబు! మనసులో ఏదో బాధలు పెట్టుకుంటూవుంటారు. నిన్న రాఘవయ్య. జానకమ్మగారు వెళ్లిన ఒక గంటతరువాత తలనొప్పిగావుందని పడుకొన్నారు అంతే. అలాగే జ్వరం ఎక్కువై లేవలేకపోయారు, అని ఏడ్చుకుంటూ చెప్పలేకపోయింది.

రెండునిముసాలతరువాత కన్నీళ్ళు తుడుచుకొంటూ 'వెంటనే డాక్టరు కబురుపెట్టాను. వారువచ్చిచూచి సూది, మందులు యిచ్చారు. కాని యింకా జ్వరం తగ్గలేదుబాబు. మరల డాక్టరువచ్చి అమ్మగారిని లోపల పరీక్షిస్తున్నారు! రండి' అని యిరువురు లోన వెళ్లారు.

లోపల డాక్టరు చాలాసేపువరకు పరీక్షించారు. రాధాదేవి యీ లోకముగురించి తెలియక, కండ్లుమూసుకొని పడుకొనివుంది. ఆమెనుచూడా గోపికి కండ్లనుండి కన్నీళ్ళు రాసాగింది.

డాక్టరుతో గోపి 'డాక్టరూ, అమ్మగారికి ఏం జబ్బు' అని ప్రాధేయపూర్వకముగా అడిగాడు.

ఎల్లప్పుడూ........
టి. ఎన్. హెచ్. వారి
* సైనిక్స్ * ఆర్. ఓ.
కలర్ బనిన్లనే
ఉపయోగించండి.
ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం - 4.

డాక్టరు సందేహిస్తూ, 'విషజ్వరంలాగ వుందేమో అవి భావిస్తున్నాను' అయినా యీరోజుగడిచి రేపుపుదయంగాని అయితే ఏవిషయముగాని చెప్పగలను. నేను యిచ్చే యీ మాత్రలు మూడుగంటలకు ఒకటివంతున వేయండి. జ్వరం తగ్గితే రేపటికి ఫరవాలేదు. అని మాత్రలు గోపిచేతికి అందించాడు.

మరల డాక్టరు 'వారిని డిస్టర్బ్ చేయకండి. నిద్రపోవడానికి యిన్‌జక్షన్ యిచ్చాను. నుదిటమీద చల్లనినీటిలో గుడ్డనుతడిపి వుంచండి. ఆకలి అని నిదురలో పలవరిస్తే చిన్న గ్లాసులో హార్లిక్స్ చెంచాతో నోరుతెరచి యివ్వండి. గంట గంటకు టెంపరేచర్ పరీక్షించి వ్రాసివుంచండి' అని చెప్పగా గోపి మంత్రంవేసినబొమ్మలాగా 'అలాగే సార్' అని మనసులోనిబాధలు తెలియనీయకుండా చెప్పాడు.

సీతాలు డాక్టరువెనకాల మందులబ్యాగ్ తీసుకొనివెళ్లింది. గోపి బెడ్డుప్రక్కన కుర్చీవేసుకొని కూర్చొని అమ్మగారినే బాధతో చూడసాగాడు. అలాగ ఎంతసేపు చూస్తూవున్నాడో తనకే తెలియదు.

సీతాలు 'గోపిబాబు! గోపిబాబు!' అని పిలవగా యీ లోకానికివచ్చి, 'హుం....హుం....' అన్నాడు;

'ఎందుకుబాబు ఏడుస్తున్నారు' అన్నది.

గోపి కన్నీళ్ళుతుడుచుకొని. 'ఏం చెప్పమంటావు సీతాలు. నాకు నా అనేవారులేరు. చిన్నప్పుడే అమ్మ, నాన్నను పోగొట్టుకొన్నాను. మధ్యవయసులో నాప్రాణంగాచూచే నాఅక్కను మ్రింగిన పాపాత్ముణ్ణి' అని అంటూ చల్లని గుడ్డ రాధాదేవి నుదుటిమీద వుంచాడు.

'కొందరిజీవితంలో ఉన్నవాటితోనే తృప్తిచెందాలని అంటారు. కాని అమ్మగారినిచూడ్డంతో చనిపోయిన అక్క జ్ఞాపకం వచ్చింది. అటువంటివారికి జ్వరంగావుందంటే భూమిమీద నాకాళ్లు నిలబడలేకపోయింది. నామనసు నానుండి విడిపోసాగింది' అని చెప్పలేకపోయాడు.

సీతాలు కన్నీళ్ళు తుడుచుకొంటూ, 'విచారించకు బాబు! మీలాంటి చల్లనిమనసే అండగావుండి కాపాడుతుంది' అన్నది.

గంట 4 కావడంవలన గోపి ఒకమాత్రతీసి 'అమ్మగారు! నోరుతెరవండి' అన్నాడు. రాధాదేవికి ఎక్కడనో విన్నట్లు వినబడడంవలన నిదురపోతూ నోరు తెరచింది. ఒకమాత్ర నోటిలోవేసి, నీళ్ళు కొంత పోశాడు. వెంటనే నోరుమూసుకొని మ్రింగింది,

ఇలాగ శ్రమ, బాధ తెలియకుండా మందులు అమ్మగారికి యిస్తూవచ్చాడు. ఐదునిముషాలకు ఒకపర్యాయము వల్లనిగుడ్డ రాధాదేవి నుదుటిమీద వుంచుతూ సపర్యలు చేస్తూవుండసాగాడు. గంటకు ఒకసారి టెంపరేచరు చూచి రికార్డు చేశాడు.

రాత్రి 8 గంటలు కావస్తువుంది. సీతాలు అమ్మగారికి హార్లిక్స్ కలిపి తీసుకవచ్చి 'బాబు; అమ్మగారు తనకు ఆకలి అని అడిగి ఎరుగరు. కావున నీవే చెంచాతో అమ్మగారికి యివ్వు అని గ్లాసు అందించింది.

గోపి ప్రక్కనేవుండి, 'అమ్మ .... అమ్మ .. అన్నాడు, రాధాదేవి కండ్లు కొంతతెరచి, 'హు హు ...' అనగా,

'మీకు హార్లిక్స్ తెచ్చాను. నోరుతెరవండి', అనగా నోరుతెరవడంతో చెంచాతో కొద్దికొద్దిగా నోట్లోపోసి త్రాగించాడు. అటుతరువాత మంచినీటితో నోరునుకడిగి తడి గుడ్డతోతుడిచి 'యిక పడుకోండి అమ్మా' అనడంతో, రాధాదేవి నిదురపోసాగింది.

సీతాలు 'అమ్మగారికి జ్వరం తగ్గుతుంది. నీవు వచ్చి కాస్త అన్నం తిను బాబు' అన్నది.

గోపి బాధతో 'నాకు ఆకలిగాలేదు సీతాలు! అమ్మగారిని బ్రతికించుకొంటే నాజీవితానికి అంతే చాలు! నన్ను బలవంతంపెట్టకు' అని చెప్పాడు,

సీతాలు ఏమి మాట్లాడలేక లోనికివెళ్ళి 10 నిముషాలు తరువాత వేడిపాలు తీసుకవచ్చి 'యీ పాలుఅయినా తీసుకో బాబు! కాదనకు' అని బలవంతాన యివ్వడంతో గోపి ఏమి చెప్పలేక తీసుకొని గబగబ త్రాగాడు.

(యింకావుంది.)

## 'కర్తవ్యం'

నవ్వుతూ బ్రతకాలి
కలలన్ని పండాలి
అటు ఇటు చూడకు
ఎటు చూచినా ఒక్కటే!

కష్టం తర్వాత సుఖం
సుఖం తర్వాత కష్టం
సుఖం కలిగితే పొంగిపోకు
కష్టం కలిగితే కృంగిపోకు?

కష్ట సుఖాలు,
పట్టించుకోక నిరంతరం
నిండుగా నవ్వాలి
నవ్వుతూ బతకాలి

అందుకని
నింపుకో ఆత్మ స్థయిర్యం
సాగిపో జీవితపథంలో...

—సి. హెచ్. శశికళ.



***

"బాలయేసు"
చిత్రంలో
బాలయేసు

***